# జానపదగీతం - అత్తలేని కోడలుత్తమురాలు

అత్తలేని కోడలుత్తమురాలు ఓలెమ్మా,
కోడల్లేని అత్త గుణవంతురాలు
ఆ..హూ.. ఆ..హూ.. ||అత్తలేని కోడలుత్తమురాలు||

కోడల కోడల కొడుకు పెళ్ళామా ఓలెమ్మా
పచ్చిపాలమీద మీగడేదమ్మా,
ఆ వేడిపాలల్లోన వెన్న ఏదమ్మా
ఆ..హూ.. ఆ..హూ..

అత్తమ్మ నీ చేత ఆరళ్లె గానీ ఓలేమ్మా
పచ్చిపాలమీద మీగడుంటుందా,
ఆ వేడిపాలల్లోన వెన్న ఉంటుందా
ఆ..హూ.. ఆ..హూ.. ||అత్తలేని కోడలుత్తమురాలు||

ఉట్టిమీదున్న సున్నుండలేమాయే కోడలా
మినప సున్నుండలేమాయే కోడలా
ఆ..హూ.. ఆ..హూ..

ఇంటికి పెద్దైన గండు పిల్లుండగా అత్తమ్మా
వేరే ఇంకెవరు వస్తారె ఇంటికి అత్తమ్మా ...
ఆ..హూ.. ఆ..హూ.. ||అత్తలేని కోడలుత్తమురాలు||

ఛీ పో... నీ జిమ్మడా.... ఉండు నీ పని చెబుతా...

కొరివితో అత్తమ్మ గుమ్మానికంటా వచ్చిందీ,
పొమ్మని కాలంటా పొడిచిందే తేలు
ఆ.. ఉష్.. ఆ.. ఉష్..

ఆ... ఎందుకీ పోరని ఏడుస్తూ మా అత్త ఓలేమ్మా
మంచి దానిమల్లే మళ్ళిపోయింది.
ఆ..హూ.. ఆ..హూ.. ||అత్తలేని కోడలుత్తమురాలు||